GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✱ HYDERABAD ✱ BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

---

# నవ్యాంధ్ర ప్రదేశ్‌కు గీతం వంటి ప్రామాణిక సంస్థలు అవసరం

### గీతం ఆసుపత్రి ప్రారంభోత్సవంలో నారా లోకేష్

నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా తీర్చిదిద్దటానికి గీతం విశ్వవిద్యాలయం వంటి ఉన్నత ప్రమాణాలు గల సంస్థల అవసరం ఉందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఏర్పాటైన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ఆసుపత్రి ఆధునిక భవన సముదాయాన్ని పలు విభాగాలను శనివారం తేది: 06-05-2017 న జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ఇతర మంత్రులతో కలసి ప్రారంభించారు.

గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ సాంకేతికంగా ప్రపంచం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో కేంద్రంలో నరేంద్ర మోది రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఉన్నత లక్ష్యాలతో ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో విశాఖ ఐటి పరిశ్రమల కేంద్రంగా, రాయలసీమ వస్తు ఉత్పాదక పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చెందాలన్నది ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఐటి ఉద్యోగాలను ఇచ్చే పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి కృషి జరుగుతోందన్నారు. గీతం ఆసుపత్రి, విశ్వవిద్యాలయం లోని మౌలిక సధుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా భావంతో ఏర్పాటయ్యే గీతం ఆసుపత్రి వంటివి ప్రైవేట్ రంగంలో ఏర్పాటు కావడం ద్వారా స్థానిక వైద్య అవసరాలు తీరడంతో పాటు ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. గీతం ఆసుపత్రిలోని సధుపాయాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇంజనీరింగ్‌తో పాటు ఫార్మశీ, లా, ఆర్కిటెక్చర్, నర్సింగ్, సైన్స్, అంతర్జాతీయ వాణిజ్యం, మేనేజ్‌మెంట్, వైద్య విద్య కోర్సులతో ఆంధ్రప్రదేశ్‌లో గీతం విశ్వవిద్యాలయం ఏకైక మల్టీ డిస్‌ప్లినరీ విశ్వవిద్యాలయంగా పేరు పొందిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 21 నూతన పథకాలను వివిధ రంగాలలో ప్రవేశ పెట్టిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా సరియైన వైద్యం అందించడానికి పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేశారని, కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 640 డయాలసిస్ యంత్రాలను ఆసుపత్రిలకు సరఫరా చేశామని అలాగే బసవతారకం తల్లి బిడ్డ పథకం కింద ఆరోగ్య కిట్‌లను అందజేస్తున్నామని, 1400 ఆసుపత్రులలో వివిధ వ్యాధులకు డయాగ్నసిస్ ఉచితంగా అందించడానికి ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మెడికల్ పీజీ కోర్సుల ఫీజు ప్రస్తావిస్తూ పీజీ విద్యార్థులకు నెలవారీ 30 వేల రూపాయలకు స్టైపెండ్‌ను అందించడానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్ని వైద్య సీట్లను ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ద్వారా నీట్ పరీక్షలో ర్యాంకు ఆధారంగా మాత్రమే భర్తీ చేస్తామన్నారు.

(Contd.... 2nd... Page)

రాష్ట్ర ఎనర్జీ శాఖా మంత్రి కిమిడి కళా వెంకటరావు దేశం గర్వించతగ్గ విద్యా సంస్థగా గీతం విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దటంతో పాటు ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడానికి గీతం ఆసుపత్రిని నిర్మించటం ద్వారా డాక్టర్ ఎమ్వి.వి.ఎస్ మూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గర్వించతగ్గ వ్యక్తులలో ఒకరిగా పేరు పొందారని ప్రశంసించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప గీతం విశ్వవిద్యాలయం ఆసుపత్రి సేవల ద్వారా ప్రజలకు దగ్గర కావాలని సూచించారు. గీతం ఇంజనీరింగ్ కోర్సులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని అదే స్థాయిలో వైద్య కోర్సులను తీర్చిదిద్దాలన్నారు. గీతం ఆసుపత్రి లోని సధుపాయాలు ప్రపంచ స్థాయిలో ఉన్నాయన్నారు.

గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ దాదాపు 500 కోట్ల రూపాయల వ్యయంతో గీతం వైద్య కళాశాలకు అనుబంధంగా గీతం ఆసుపత్రిని అన్ని వైద్య సధుపాయాలతో నిర్మించామన్నారు. ఉత్తరాంధ్రలోని సాధారణ ప్రజానీకంతో పాటు గిరిజన ప్రాంతాలలో ఉన్న వారికి సహితం గీతం ఆసుపత్రి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. బాబా అణుశక్తి పరిశోధనా కేంద్రం తో కలసి విశాఖ జిల్లా అచ్యుతాపురంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయాన్ని బయోటెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని అలాగే ఫింటెక్ వేలీ కి అనుబంధంగా ఫింటెక్ అకాడమిని ప్రారంభించామని వెల్లడించారు. రాష్ట్ర ప్రగతికి విశాఖలో ఐటి రంగ అభివృద్ధికి గీతం విశ్వవిద్యాలయం సహకరిస్తుందన్నారు.

ఈ సందర్భంగా గీతం ఆసుపత్రి నూతనంగా ప్రారంభించిన "పట్టాభిషేకం సీనియర్ సిటిజన్స్ సంపూర్ణ ఆరోగ్య పథకం" హెల్త్ కార్డులను పలువురు సీనియర్ సిటిజన్‌లకు నారా లోకేష్ అందజేశారు. అలాగే సావిత్రి ప్రసూత పథకం లో భాగంగా గీతం ఆసుపత్రిలో చిన్నారులకు జన్మనిచ్చిన వారికి హెల్త్ కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు రచించిన సైకాలజీ ఇన్ ఇండియన్ ట్రెడిషన్ అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు. దేశంలో విశాఖ నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ను సన్మానించారు.

కార్యక్రమంలో గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, గీతం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరలక్ష్మి, గీతం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు, రాష్ట్ర శాసనమండలి సభ్యులు పి.చలపతిరావు, సి.వెంకటరామయ్య, వి.వి.చౌదరి, ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, గీతం ప్రొ వైస్-ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రొఫెసర్ శివపిళ్ళై, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

**తేది: 06-05-2017,** **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.** **పత్రికా సంబంధాల అధికారి**